ఎంబీఏ, ఎంసీఏలో
కొత్తగా 5,760 సీట్లు

- సీట్లను పెంచుతూ ఉత్తర్వులు
- పలు కాలేజీల్లో కొత్త కోర్సులు

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం సీట్ల సంఖ్యను పెంచింది. ఎంబీఏలో 3,060, ఎంసీఏలో 2,700 కొత్త సీట్లకు అనుమతిస్తూ విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శనివారం జీవో జారీచేశారు. కొన్ని కాలేజీల్లో కొత్త కోర్సులకు, మరికొన్ని కాలేజీల్లో సీట్ల సంఖ్య పెంపునకు అనుమతి ఇచ్చారు. 37 కాలేజీల్లో ఎంబీఏలో ఇదివరకు 3,600 సీట్లుంటే, తాజాగా 3,060 సీట్లను పెంచారు. 25 కాలేజీల్లో ఎంసీఏలో ఇప్పటివరకు 1,260 సీట్లుంటే తాజాగా 2,700 సీట్లు పెంచారు. ఈ సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ కోటాలో భర్తీచేస్తారు. ఈ సీట్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు. తాజాగా సీట్ల భర్తీకి మరో విడత ఐసెట్ వెబ్ కౌన్సెలింగ్‌ను దసరా లోపు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ ఏడాది ఐసెట్‌లో 61,092 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఎంబీఏలో 24,487, ఎంసీఏలో 3,316 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కొత్తగా సీట్ల పెంపునకు అవకాశం కల్పించింది.

బీసీ గురుకులాల్లో చేపల కూర

- పైలట్ ప్రాజెక్టుగా ఉమ్మడి కరీంనగర్
- ఫిష్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ వెల్లడి

పిట్టల రవీందర్

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): బీసీ గురుకులాల్లోని విద్యార్థులకు భోజనంలో చేపల కూర అందించాలని ఫిష్ ఫెడరేషన్ నిర్ణయించింది. దసరా తర్వాత అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ప్రస్తుతానికి ఈ పథకాన్ని కేవలం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని నిర్ణయించినట్టు ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ తెలిపారు. జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలోని 33 బీసీ గురుకులాల్లో 15 వేల మందికి లబ్ధి చేకూరనున్నది. ప్రతి బుధవారం చేపల కూరను అందించనున్నట్టు తెలిపారు. ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల చొప్పున, 15 వేల మందికి ప్రతివారం సుమారు 22 క్వింటాళ్ల చేపలు అవసరం కానున్నాయి. ముళ్లు లేని చేపలను విద్యార్థులకు అందించనున్నారు. పాఠశాలల్లో చేపలు శుభ్రం చేయాల్సిన అవసరం లేకుండా రెడీ టు కుక్ విధానంలో అందించనున్నారు. ఇప్పటికే చేపల సరఫరాదారులతోనూ అధికారులు సమావేశమై చర్చించారు. చేపల వంటకాన్ని రుచిగా చేసేందుకు స్కూళ్లలోని వంట మనుషులకు ఒక రోజు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

9 నుంచి కౌన్సెలింగ్

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): బీపీఈడీ, యూజీ-డీపీఈడీ కోర్సుల్లోని సీట్ల భర్తీకి పీఈసెట్ రెండో విడత వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 9 నుంచి 11 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్ చేపట్టనుండగా, 12న అర్హులైన వారి జాబితాను ప్రకటిస్తారు. 12, 13 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 14న వెబ్ ఆప్షన్ల సవరణ, 17న సీట్లను కేటాయిస్తారని ప్రవేశాల కమిటీ కన్వీనర్ సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్ కార్యాలయం
సంక్షిప్త టెండరు ప్రకటన
Lr.No. D3/Tenders/14/2023-24/DPRENLG, తేది: 06-10-2023
నల్లగొండ జిల్లా, PIU నల్లగొండ డివిజన్, నల్లగొండ, నార్కెట్‌పల్లి & చిట్యాల మండలాలలో (8) నెం.ల పనుల కొరకు టెండరు. **మొత్తం అంచనా వ్యయం: రూ. 76.00 లక్షలు. దరఖాస్తు చివర తేది:** 12-10-2023. **టెండరు షెడ్యూళ్ల జారీ తేది:** 13-10-2023. **టెండరు స్వీకరణ & తెరచు తేది:** 13-10-2023.
సం/- **జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్, PIU : నల్లగొండ.**
DIPR RO.No. 2046-DP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, ఆదిలాబాద్
నెం.వ్య.మా.క/ఆ/C/E/S/2023-24 టెండర్ నోటీసు తేది: 07-10-2023
2023-24 సంవత్సరమునకుగాను అవసరమగు స్టేషనరి, కంప్యూటర్ సామాగ్రి మరియు విద్యుత్ పరికరములు సరఫరా చేయుటకు సంబంధిత డీలర్ నుండి సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు ఫారములను పొందు తేది: 09-10-2023 నుండి 16-10-2023 వరకు కార్యాలయపు పని వేళల యందు షెడ్యూలు ధర రూ. 1,500/-లు చెల్లించి పొందగలరు. టెండరు దాఖలుచేయు తేది: 17-10-2023 మధ్యాహ్నము 12.00 గంటల వరకు మరియు టెండరు తెరుచు తేది: 17-10-2023 సాయంత్రము 3.00 గంటలకు. టెండర్లను ఆమోదించు లేదా రద్దుపరుచు అధికారము శ్రీయుత అధ్యక్షురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆదిలాబాద్ గారికి కలదు.
సం/- ఉన్నత శ్రేణి కార్యదర్శి (పూ.అ.భా.), వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆదిలాబాద్
DIPR RO.No. 7946-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ
NIT No. 375 to 404/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 06-10-2023
పనుల సంఖ్య: (30), **పనుల పేరు:** కామారెడ్డి జిల్లాలో జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2BHK మరియు బాన్స్‌వాడ అసెంబ్లీ నియోజకవర్గంలో CDP, SDF & SCDD కొరకు దిగువ సంతకందారు టెండర్లు కోరుతున్నారు. **మొత్తం ECV: రూ. 261.86 లక్షలు.** టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను 17-10-2023న రా|| 10.30 గం. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు చివరి తేది: ఆన్‌లైన్‌లో ఒక్కో NIT ప్రచురణ తేదీ నుండి (7) పనిరోజులు. అన్ని తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా **www.tender.telangana.gov.in** వద్ద ఆన్‌లైన్‌లో చూడవచ్చును.
DIPR RO.No. 2055-DP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, PRED, బాన్సువాడ.

పురపాలక సంఘ కార్యాలయం : మంచిర్యాల, జిల్లా : మంచిర్యాల.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
మంచిర్యాల మున్సిపాలిటీనందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు No: E1/131/MNCL/2023-24/1, Date: 07/10/2023 ప్రకారం **రూ. 268.00 లక్షల** నిధులతో (9) పనులు చేపట్టుటకుగాను అర్హతగల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి: **టెండరు తేదీల వివరాలు:**

S.No.	NIT No.	Downloading Start Date	Downloading End Date
1.	E1/130/MNCL/2023-24/1	07/10/2023, 5.30 pm	10/10/2023, 5.30 pm

తదుపరి వివరములకు కమిషనర్, మున్సిపల్ ఇంజినీర్, మంచిర్యాల మున్సిపాలిటీ గారిని సంప్రదించు ఫోన్ నెం. 9849905886, 9849906721 లేదా **www.tender.telangana.gov.in** సైట్‌నందు చూడవచ్చును.
DIPR RO.No. 7932-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023 సం/- కమిషనర్, మంచిర్యాల మున్సిపాలిటీ.

పురపాలక సంఘ కార్యాలయము: నిర్మల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నోటిఫికేషన్ నం. MCN/ME/E1/CTN-11/PP/2023-24 తేది: 06-10-2023
SI.No.:1, FUNDS: SDF/PP SMG/Other Grants, No. of Works: 6, అంచనా వ్యయము మొత్తం : రూ. 114.80 లక్షలు. **ఈవెంట్స్:** 1. ప్రారంభ తేది: 07-10-2023 ఉ. 11:00 గం.ల నుండి, 2. చివరి తేది: 11-10-2023 సా. 5.00 గం.ల వరకు. నోట్: తదుపరి వివరములకు-కమిషనర్, పురపాలక సంఘం, నిర్మల్ యందు సంప్రదించగలరు (లేదా) https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.
సం/- కమిషనర్, పురపాలక సంఘం, నిర్మల్
DIPR RO.No. 7924-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం
ఇ-మెయిల్: knrcmnr@rediffmail.com
No. E1/DB/MCK/8201/156/MCK/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: -10-2023
బతుకమ్మ పండుగ క్రింద 2 నెం.ల తాత్కాలిక లైటింగ్ మరియు ఏర్పాట్ల రికాల్ పనులు మరియు 2 నెం.ల సివిల్ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్లు కోరబడుతున్నవి: **అంచనా వ్యయం: రూ. 226.05 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది:** 07-10-2023న సా|| 04.00 గం. **బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్‌కు ముగింపు తేది:** 13-10-2023న సా|| 04.00 గం. తదుపరి వివరాలను వెబ్‌సైట్: **www.tender.telangana.gov.in**లో చూడవచ్చును. సం/- కమిషనర్ (FAC), మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్.
DIPR RO.No. 7923-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Engineer-In-Chief(R&B) State Roads, CRN: NIT No. 67/DCE(R)/EE-R/DEE-2/AEE/2023, తేది: 06.10.2023, పద్నాలుగు (14) రోడ్ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి-మొత్తం రూ. 123.60 కోట్లు. వివరాలు దిగువ విధంగా ఉన్నవి. 1. వికారాబాద్ జిల్లాలో 2 పనులు, 2. రంగారెడ్డి జిల్లాలో 2 పనులు, 3. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1 పని, 4. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1 పని, 5. ఆదిలాబాద్ జిల్లాలో 8 పనులు. టెండరు దారులు టెండరు షెడ్యూళ్ళను 09.10.2023న సా. 5.00 గం. నుండి ఇ-మార్కెట్ ప్లేస్ అనగా http://www.eprocurement.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 17.10.2023న లేదా ఆలోగా సా. 5.00 గం.వరకు.
సం/- ఇంజినీర్-ఇన్-చీఫ్(R&B), స్టేట్ రోడ్స్ & CRN తరపున,
DIPR RO No.2042-DP/CL/Advt/1/2023-24, Dt: 07.10.2023

ఉస్మానియా విశ్వవిద్యాలయం
హైదరాబాద్-500 007, ఇండియా.
No. 442/COE/OU/BID/2023, టెండరు ప్రకటన తేది: 05-10-2023
ఎగ్జామినేషన్ బ్రాంచ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్-500 007కు సెక్యూరిటీ ఫీచర్స్‌తో ప్రీ-ప్రింటెండ్ స్టేషనరీ: బ్లాంక్ డిగ్రీ సర్టిఫికేట్స్, మెమోలు, ప్రొవిజనల్ సర్టిఫికేట్స్, కన్సాలిడేటెడ్ మెమోలు, ట్రాన్స్క్రిప్టులు మొదలగునవి సరఫరా కొరకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఆమోదించిన నమోదిత సెక్యూరిటీ ప్రింటర్స్ నుండి సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. తదుపరి వివరాల కొరకు మా వెబ్‌సైట్: **www.osmania.ac.in** దర్శించండి.
DIPR RO.No. 7963-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023 సం/- కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్
ఈ- టెండరు ప్రకటన
తేది: 07-10-2023
తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ద్వారా కొత్తగూడ, హైదరాబాద్ ప్రాంతం నందు "అటవీ మరియు పర్యావరణ-పర్యాటక అభివృద్ధి భవన నిర్మాణం" కొరకై 08-10-2023 నుండి 26-10-2023 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పని యొక్క అంచనా విలువ: రూ. 2110.00 లక్షలు. టెండర్లు రానియెడల 30-10-2023 మరియు 06-11-2023న తిరిగి ఆహ్వానించబడును. ఆసక్తిగలవారు మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నం. 8008301609 మరియు **www.fdc.telangana. gov.in** వెబ్‌సైట్‌ను దర్శించగలరు.
సం/- వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ సం/- సీనియర్ డివిజనల్ మేనేజర్
DIPR RO.No. 8004-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-10-2023



గాంధీ దవాఖానలో ఏర్పాటు చేసిన సంతాన సాఫల్య కేంద్రం

గాంధీలో ఐవీఎఫ్ సెంటర్

- 5 కోట్లతో తొలిసారిగా ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న మంత్రులు హరీశ్‌రావు, తలసాని

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 7: సంతానం లేని దంపతులకు సర్కారు శుభవార్త చెప్పింది. ప్రజల కోసం రాష్ట్రంలో తొలిసారిగా ఇన్-విట్రో-ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) సెంటర్‌ను అందుబాటులోకి తెస్తున్నది. రూ.5 కోట్లతో గాంధీ దవాఖానలో సంతాన సాఫల్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మాతా, శిశు ఆరోగ్య కేంద్రం భవనంలోని ఐదో అంతస్థులో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఆదివారం మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభిస్తారని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం రాజారావు తెలిపారు. 2018 నుంచి గాంధీ దవాఖానలో ఐయూఐ విధానం ద్వారా సంతాన సాఫల్య కేంద్రం నిర్వహిస్తున్నామని, మందులు వాడటంతో ఇప్పటివరకు 200 మహిళలకు సంతానం కలిగిందని చెప్పారు. ఇప్పుడు మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో ఐవీఎఫ్ విధానాన్ని అందుబాటులోకి తేవడం శుభపరిణామమని సంతాన సాఫల్య కేంద్రం నోడల్ అధికారి, గైనకాలజీ విభాగం ప్రొఫెసర్ వెల్లంకి జానకీ తెలిపారు.


ఐవీఎఫ్ సెంటర్‌లోని ఆపరేషన్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలు

74 ఏండ్ల వయస్సులో డిగ్రీ

- బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ (ఆనర్స్) కోర్సులో చేరిన కే చిన్నా ఎరుకులు
- లైన్‌మన్‌గా ఉద్యోగ విరమణ

కే చిన్నా ఎరుకులు

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): చిన్నప్పటి నుంచే ఉన్నత చదువులు చదవాలనేది ఆయన లక్ష్యం. కానీ, లక్ష్యానికి కుటుంబ పరిస్థితులు అడ్డుపడ్డాయి. ఇప్పుడు కుటుంబ బాధ్యతలు అన్నీ నెరవేర్చి ఇప్పుడు74 ఏండ్ల వయస్సులో డిగ్రీలో ప్రవేశం పొందారు. ఆయనే హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌కు చెందిన కే చిన్నా ఎరుకులు. డిగ్రీలో చేరడానికి ఆయన చిన్నపాటి పోరాటమే చేయాల్సి వచ్చింది. ఏపీ ట్రాన్స్‌కోలో లైన్‌మన్‌గా పనిచేసి 2007లో కే చిన్నా ఎరుకులు పదవీ విరమణ పొందారు. అనంతరం బీటెక్ చదవాలని ప్రయత్నాలు ప్రారంభించారు. తొలుత ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదో తరగతి పూర్తిచేశారు. 2021లో ఇంటర్ వొకేషనల్ కోర్సులో చేరి ఇంటర్మీడియట్‌ను పూర్తిచేశారు. ఆ తర్వాత ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిప్లొమా సెకండియర్‌లో ల్యాటరల్ ఎంట్రీ ద్వారా చేరినా కొన్ని పేపర్లు బ్యాక్‌లాగ్‌లో ఉండటంతో డిప్లొమా పొందలేకపోయారు. బీటెక్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ కోర్సులో చేరాలనుకున్నా అధిక ఫీజులు భరించలేక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరాలని నిర్ణయించుకున్నారు. కానీ, ఆయనకు వయస్సు అడ్డంకిగా మారింది. కే చిన్నా 1948లో జన్మించగా, దోస్త్ వెబ్‌సైట్‌లో 1973లోపు జన్మించిన వారికే అడ్మిషన్లు కల్పిస్తున్నారు. దీనిని సవరించాలని కోరుతూ ఆయన ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ అధికారులను సంప్రదించారు. ఆధార్‌కార్డులో సాంకేతిక కారణాలు సైతం అడ్డంకిగా నిలిచాయి. ఆయన ఆశయం, పోరాటం ముందు అన్ని తలవంచాయి. ఎట్టకేలకు నాలుగేండ్ల బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ (ఆనర్స్) కోర్సులో ప్రవేశం పొందిన కే చిన్నా ఎరుకల.. చలో అంటూ కాలేజీకి వెళ్తున్నారు. నిరుడు 75 ఏండ్ల మాజీ సైనికుడు నాగ్‌శెట్టి బీఏ (హెచ్ఈపీ)లో చేరారు.

నీట్-యూజీ సిలబస్ తగ్గింపు

- నూతన సిలబస్‌ను విడుదల చేసిన నేషనల్ మెడికల్ కమిషన్
- ఒత్తిడి తగ్గుతుందన్న నిపుణులు

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) అండర్ గ్రాడ్యుయేట్ సిలబస్‌లో కోతపెట్టారు. విద్యార్థులపై భారం తగ్గించడంలో భాగంగా నీట్-2024 నూతన సిలబస్‌ను నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) సిలబస్‌లో స్వల్ప మార్పులు చేసింది. ఈ ఏడాది నీట్‌ను 2024 మే 5న నిర్వహిస్తారు. నీట్ రిజిస్ట్రేషన్లు ఇంకా ప్రారంభం కాలేదు. ఎన్ఎంసీ విడుదల చేసిన సిలబస్ ప్రకారం.. భౌతికశాస్త్రంలో అధికంగా సిలబస్ కోతకు గురైంది. కెమిస్ట్రీలోనూ కొన్ని పాఠ్యాంశాలను తగ్గించారు. బాటనీ, జువాలజీ సబ్జెక్టుల సిలబస్ తగ్గించడం విద్యార్థుల ప్రిపరేషన్‌పై పెద్ద ప్రభావమేమీ చూపదని నీట్ శిక్షకుడు శంకర్ రావు పేర్కొన్నారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్‌లలో భారీగా సిలబస్‌ను తగ్గించారని తెలిపారు. ఇది విద్యార్థులకు అనుకూలించే అంశమని వెల్లడించారు. సిలబస్‌ను ఆలస్యంగా విడుదల చేయడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. సిలబస్ తగ్గింపుతో ప్రస్తుత సెకండియర్ విద్యార్థుల కన్నా, ఫస్టియర్ విద్యార్థులకే అధిక లాభమని ఆయన విశ్లేషించారు.

తొలగించిన పాఠ్యాంశాలు.

- **రసాయనశాస్త్రం ఫస్టియర్:** పదార్థం స్థితి, హైడ్రోజన్, ఎస్ బ్లాక్ ఎలిమెంట్స్, ఎన్విరాన్‌మెంటల్ కెమిస్ట్రీ.
- **రసాయనశాస్త్రం సెకండియర్:** ఘనస్థితి, ఉపరితల రసాయనశాస్త్రం, మెటలర్జీ, రోజువారీ జీవితంలో పాలిమర్లు, కెమిస్ట్రీ.
- **భౌతికశాస్త్రం ఫస్టియర్:** ప్యూర్ రోలింగ్, కనెక్టింగ్ బాడీలు, పాలిట్రోపిక్ ప్రక్రియ, బలవంతమైన, దెబ్బతిన్న డోలనాలు.
- **భౌతికశాస్త్రం సెకండియర్:** పొటెన్షియల్, నాన్ పొటెన్షియల్ సంభావ్యత, ప్రొటెన్షియో మీటర్, ఎర్త్ మ్యాగ్నటిజం, రేడియో యాక్టివిటీ, ట్రాన్సిస్టర్లు, ఆంప్లిఫయర్లు.
- **జువాలజీలో యూనిట్-2:** వానపాములు, యూనిట్-5లో శరీర నిర్మాణశాస్త్రం, జీర్ణక్రియ శోషణం, జ్ఞానేంద్రియాలు (చెవులు, కండ్లు), యూనిట్-10లో జీవావరణం, పర్యావరణం, పర్యావరణ సమస్యలు, పశు సంవర్ధకం.
- **బోటనీ ఫస్టియర్:** ప్లాంట్ ఫిజియాలజీలో ట్రాన్స్‌పోర్ట్ ఇన్ ప్లాంట్స్, మినరల్ న్యూట్రిషన్, మార్ఫాలజీ.
- **బోటనీ సెకండియర్:** స్ట్రాటజీస్ ఫర్ ఎన్‌హ్యాన్స్‌మెంట్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్.
- **బోటనీలో కొత్తగా చేర్చినవి:** బయో మాలిక్యూల్స్, ఎంజైములు, ప్రాపర్టీలు, మాల్వేస్, లెగుమనీస్ సహా మరికొన్ని అంశాలను చేర్చారు.

నటుడు నవదీప్‌కు ఈడీ నోటీసులు

- 2017, మాదాపూర్ కేసుల్లో తాఖీదు
- 10న హాజరుకావాలని ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): సినీ నటుడు నవదీప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శనివారం రెండోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 10న తమ ఎదుట తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. 2017లో సంచలనం సృష్టించిన భారీ డ్రగ్ రాకెట్ కేసు, తాజాగా గుడిమల్కాపూర్ డ్రగ్స్ కేసులో నవదీప్‌కు నోటీసులు ఇచ్చినట్టు తెలిసింది. గుడిమల్కాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇటీవల నవదీప్‌ను విచారించింది. సెప్టెంబర్ 14న బెంగళూరులో పట్టుబడిన నైజీరియన్ డ్రగ్ పెడ్లర్లతో నవదీప్‌కు పరిచయం ఉన్నదని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో నవదీప్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాత సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు అందజేశారు. పాత టాలీవుడ్ డ్రగ్స్ కేసులో సమన్లు పంపినా.. ప్రస్తుత కేసును అందులో చేర్చామని, ఈ రెండు కేసులపై నవదీప్‌ను పూర్తిస్థాయిలో విచారించనున్నట్టు ఈడీ వర్గాలు తెలిపాయి.

బీసీలను విస్మరిస్తే బీజేపీకి పాతరే!: దుండ్ర

హైదరాబాద్, అక్టోబర్7 (నమస్తే తెలంగాణ): బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరిస్తే బీజేపీని రాజకీయంగా పాతరేయడం ఖాయమని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హెచ్చరించారు. ఇకనైనా బీజేపీ సర్కారు బీసీ సబ్‌ప్లాన్ అమలును చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ మ్యానిఫెస్టో కమిటీకి బీసీల డిమాండ్లను నివేదించారు. ఆ వివరాలను శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. బీజేపీ బీసీ డ్రాఫ్టింగ్ కమిటీ ఎదుట పలు డిమాండ్లను పెట్టామని తెలిపారు. బీసీ సబ్ ప్లాన్‌కు సంబంధించి బీజేపీ విధివిధానాలు రూపొందించాలని, బీసీల కోసం తెలంగాణ తరహాలో ప్రత్యేకంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఫేక్ ఫ్యాకల్టీకి జేఎన్టీయూ చెక్!

- ప్రైవేట్ కాలేజీల్లో బోగస్ అధ్యాపకుల కట్టడికి చర్యలు
- ఈ నెల 13 నుంచి 19 వరకు ఎస్ఈఎం సమావేశాలు
- సర్టిఫికెట్ల పరిశీలన, ఇంటర్వ్యూలు చేయనున్న వర్సిటీ

హైదరాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): ప్రైవేటు కళాశాలల్లో ఫేక్ ఫ్యాకల్టీకి చెక్ పెట్టేందుకు జేఎన్టీయూ పటిష్ట చర్యలు తీసుకుంటున్నది. 2023 -24 విద్యాసంవత్సరానికి ఫ్యాకల్టీ సెలెక్షన్స్‌కు జేఎన్టీయూ స్టాఫ్ సెలెక్షన్ కమిటీ మినట్స్ (ఎస్ఈఎం) షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నెల 9 నుంచి 17 వరకు కాలేజీలవారీగా షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆ మేరకు అధ్యాపకులు ఎస్ఈఎంలకు హాజరుకావాలని జేఎన్టీయూ అధికారులు సూచించారు. ఒక్కో రోజు 10 నుంచి 23 కాలేజీల అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక ప్రక్రియను పూర్తిచేస్తారు. ఏఐసీటీఈ మార్గదర్శకాల ప్రకారం కాలేజీలు అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించుకోవాల్సి ఉన్నది. కానీ, పలు కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు మరో కాలేజీలో చేరడంతోపాటు, కొందరు ఉద్యోగాల నుంచి వైదొలగగా, వారి స్థానంలో కాలేజీలు కొత్త వారిని నియమించుకున్నాయి. ఫ్యాకల్టీ సెలెక్షన్స్‌ను పూర్తిచేసిన కాలేజీలు ఇటీవలే వివరాలను జేఎన్టీయూకు సమర్పించాయి. ఫ్యాకల్టీని కాలేజీలు నియమించుకుంటే సరిపోదు. వాటికి జేఎన్టీయూ ఎస్ఈఎం ఆమోదం తెలిపాల్సి ఉన్నది. ఫ్యాకల్టీ సమర్పించిన బీటెక్, ఎంటెక్ సర్టిఫికెట్లను పరిశీలించి, ఇంటర్వ్యూ చేసి, అంతా సవ్యంగా ఉంటే నియామకానికి ఒకే చెప్తారు.

అవినీతి అధికారులకు నోటీసులు

- 22 గంటల పాటు ఏసీబీ విచారణ
- పబ్ వ్యవహారంపై కీలక ఆధారాలు

బంజారాహిల్స్, అక్టోబర్ 7: పబ్ నిర్వాహకుల నుంచి భారీగా లంచం డిమాండ్ చేస్తున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్సై నవీన్‌రెడ్డి, హోంగార్డు శ్రీహరికి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. బంజారాహిల్స్‌లోని రాక్‌వెల్ స్కైలాంజ్ పబ్ నిర్వాహకుడు లక్ష్మణ్‌రావు ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, శుక్రవారం ఉదయం 11 నుంచి శనివారం 9 గంటల దాకా బంజారాహిల్స్ ఠాణాలోనే విచారణ చేపట్టారు. సుమారు 22 గంటల పాటు విచారించిన ఏసీబీ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. పబ్ నిర్వాహకులపై నమోదైన పిటా కేసుకు సంబంధించిన వివరాలు, గత నెల 30న అర్ధరాత్రి పబ్ వద్ద నుంచి నిర్వాహకుడిని ఠాణాకు తీసుకెళ్లడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఇన్‌స్పెక్టర్, ఎస్సై, హోంగార్డు వాట్సాప్ కాల్స్ వివరాలు సేకరించారు. పబ్ నిర్వాహకుడిని ఠాణాకు పిలిపించి, నిందితులతో మాట్లాడిన విషయాల గురించి ఆరా తీశారు. ఉదయం 11 గంటలకు ఏసీబీ కార్యాలయంలో ముగ్గురు నిందితులకు 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. 9న విచారణకు రావాల్సి ఉంటుందని నోటీసులో పేర్కొన్నారు. కాగా, ఆది నుంచి వివాదాస్పదుడైన హోంగార్డు శ్రీహరి ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించాడని తేలింది.

80 వేలు తీసుకుంటూ పీఆర్ ఏఈ పట్టివేత

ఏఈ రమేశ్

ఆలేరు రూరల్, అక్టోబర్ 7 : కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ పంచా